

## పోలీస్ సెలక్షన్‌కు 466 మంది ఎంపిక

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పోలీస్ శాఖలోని కానిస్టేబుల్, ఎస్.ఐ. ఉద్యోగాల భర్తీ కోసం సెలక్షన్ లో చివరి రోజు 466 మంది ఎంపికైనట్లు జిల్లా పోలీస్ శాఖ తెలిపింది. మంగళవారం స్థానిక స్టేడియం (గ్రౌండ్స్ లో ఉదయం 5.00 గంటల నుండి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పురుష మరియు మహిళా అభ్యర్థులకు జరిగిన పరీక్షలలో నేటి రోజున 1322 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 1173 మంది హాజరయ్యారు. వీరిలో 466 మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించారు. గత 6 రోజులుగా జరిగిన ఈ దేహ దారుఢ్య పరీక్షలలో 6271 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 5542 మంది హాజరయ్యారు. వీరిలో 2190 మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించారు. దేహ దారుఢ్య పరీక్షకు సాఫీగా సాగేందుకుగాను ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్లు ఎమ్. చేతన, జిల్లా ఎస్పీకే. నరసింహ ప్రత్యేకంగా పర్యవేక్షించారని తెలిపారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం 22 ఫిబ్రవరి 2023



## చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-గండీడ్

మండలంలోనివెన్నచెడ్ పెద్ద చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై సైదయ్య కథనం ప్రకారం వెన్నచెడ్ గ్రామానికి చెందిన చిన్న మొగులయ్య(36) ఆదివారం పశువులను మేపుకుంటూ సాయంత్రం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు.ఆదివారం సాయంత్రం నుంచి అతడు కనిపించకపోవడంతో స్థానికుల సమాచారం మేరకు ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ఆదివారం సాయంత్రం నీట మునిగిన వ్యక్తి మంగళవారం ఉదయంనీటిపై శవమై కనిపించాడని,మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని భార్య అమృతమ్మ ఫిర్యాదు మేర కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# దేశ సంపాదన లూటీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ- వీపనగండ్ల

కేంద్రంలో ఉన్న అధికార బీజేపీ పార్టీ దేశ సంపద ను లూటీ చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నరసింహ 32వ వర్ధంతి సభను మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజానాట్యమండలి కళాకారులు గ్రామంలో వీధుల గుండా ర్యాలీ చేస్తూ కళా ప్రదర్శన నిర్వహించారు ప్రజానాట్యం కళాకారులు వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర వీధి నాటకాన్ని ప్రదర్శించారు. బహిరంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ నరసింహ భూస్వాములకు వ్యతిరేకంగా ముందుండి పోరాడారని పేద ప్రజల ప్రక్షాళన పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అందుకు ఓర్వలేక నక్సలైట్లు బాంబులు వేసి దాడి చేసి చంపడం జరిగిందన్నారు. జిల్లాలో అనేకమంది పార్టీ నాయకులను చంపిన ఎర్ర జెండా ఇంక ముందుకు వెళ్లిందన్నారు. పీడిత వర్గాల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఎర్రజెండా ముందుండి



ఎగిసిపడిస్తుందని పేర్కొన్నారు. పేదల పక్షాన భూ పోరాటాలు చేసిన చిరత ఎర్రజెండాదేని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాక దేశ సంపదన లోటీ చేస్తుందని కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తుందన్నారు పేద ప్రజలకు గాయత్రిలు తగ్గించి కుట్ర చేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి హిందుత్వ ఎజెండాని ముందుకు తీసుకెళ్లి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుంది అన్నారు హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి కొట్లాటలు సృష్టించి ఓట్ల కోసం అధికారం కోసం కుట్ర చేస్తుందని మండిపడ్డారు బిజెపి అధికారంలోకి వచ్చాక దళిత గిరిజన మైనార్టీ మహిళలపై దాడులు ఎక్కువ పడ్డారు ఉపాధి పథకానికి నిధులు తగ్గించి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జెబ్బార్ మాట్లాడుతూ 1986-87 ప్రాంతంలో ఈ ప్రాంతంలో గుమ్మడంలో ఆకలి చావులు గురై చనిపోతున్న మహబూబ్‌నగర్ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సందర్భంగా కార్యదర్శి వనగంటి ఈశ్వర్ నాయకత్వన ఇప్పటి ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడం మూలంగానే ప్రభుత్వం దిగివచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తూముకుంట వీపనగండ్ల కోడేరు వనపర్తి పలు ప్రాంతాలలో కేంద్రాలు ఏర్పాటు చేసి అంబలి పోయడం జరిగిందన్నారు తూముకుంట గ్రామంలో దళిత ఊసన్న భూమి భూస్వాములు ఆక్రమించుకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూమి ఇచ్చిన చరిత్ర సిపిఎం దేని కొనియాడారు.నిర్వాసితులకు 60 లక్షల రూపాయలు ఎకరాకు చెల్లించాలని డిమాండ్ చేశారు యూపీఏ హయాంలో నిర్వాసితుల భూసేకరణ 2013 చట్టాన్ని తీసుకురావడం జరిగిందని కొంతమంది స్వలాభం కోసం నిర్వీర్యం చేయడం జరుగుతుందని ఉన్నారు సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో గతంలో నిర్వాసితులకు 40 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు రాజు బాల్య నాయక్ వేణుగోపాల్, కృష్ణయ్య ,దేవేందర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ బాషా, సంగినేనిపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి, మురళి నాయకులు సిహెచ్ వెంకటయ్య ఆశన్న ఈశ్వర్ రామకృష్ణ, రాముడు, వెంకటస్వామి, ఖాజా హుస్సేన్, రవిప్రసాద్, బాల గౌడ్, నాగరాజు సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, పాల్గొన్నారు










## హత్యా నేరం కేసులో నిందితురాలికి యావజ్జీవ శిక్ష

మహబూబ్ నగర్ : ప్యాట సుజాత భర్త ప్యాట తిరుపతయ్య గ్రామం ఫర్దిపూర్, సీసీ కుంట మండలం మహబూబ్ నగర్ జిల్లా, నిందితులు సుజాత తన అక్రమ సంబంధాలను సాఫీగా కొనసాగించేందుకు భర్తను హత్య చేసిన కేసులు జిల్లా న్యాయస్థానం యావజీవ శిక్ష విధించినట్లు ప్రభుత్వ న్యాయవ్యాధి బి. జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె ప్రతినిత్యం గొడవపడుతుండేది ఆలా చాలాసార్లు కులపెద్దలు పంచాయతీ పెట్టి సముదయించి సంతోషంగా జీవనం సాగించేందుకు ముందుకు వెళ్లాలని సూచించిన పట్టించు కోలేదన్నారు. పథకం ప్రకారం ఒక రోజు తెల్లవారుజామున గాఢనిద్రలో వున్న తనభర్తని ఇంట్లో వున్న కత్తితో గొంతుకోసి చంపిందని తెలిపారు. చనిపోయిన తిరుపతి వాళ్ల నాన్నగారు ఇచ్చిన దరఖాస్తుపై సీసీ కుంట పోలీసులు కేసు నమోదు చేసి, సుజాతను కస్టడీలోకి తీసుకుని జైలుకి పంపారు. నిందితుం ాలు సుజాతకు జిల్లా సెషన్ కోర్ట్ మహబూబ్‌నగర్ నందు యావజ్జీవ శిక్షా మరియు 5 వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కేసులో పురోగతికి తొడ్పడిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ భీమయ్య, , ప్రభాకర్ రెడ్డి సిబ్బంది నర్సింహులు,-1669, లైసెన్ ఆఫీసర్ హెూంగార్డు-231 ఇర్ఫాన్ గార్లను జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ అభినందించారు.

## 'బీఆర్ఎస్ అరాచక పాలనను ఖండించండి'



మహబూబ్ నగర్ : బీఆర్ఎస్ అరాచక పాలనను ఖండించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆరోపించారు. వరంగల్ జిల్లా హనుమకొండలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తోట పవన్ గారి మీద బీఆర్ఎస్ గుండాలు చేసిన దాడికి నిరన చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం తెలంగాణ చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్యం కల్గించిన హక్కును వినియోగించి ప్రశ్నించిన వారిపై దాడులు జరపడం దురదృష్టకరం హనుమకొండలో స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నిర్వహిస్తున్న అవినీతి అక్రమాలపై మా యువజన కాంగ్రెస్ నాయకులు తోట పవన్ ప్రశ్నిస్తున్నందుకు ఎమ్మెల్యే అనుచరులతో దాడి చేయించి గాయపరచడం చాలా దురదృష్టకరం ఈ పరిస్థితి గానీ రాష్ట్రంలో మరల పునరావృతం అయితే దాడులు నిర్వహించిన వారిపై ప్రతి దాడులకు యువజన కాంగ్రెస్ వెనుకాడదని గుండాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా గారు, మహిళ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్ర రాజు , జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ ,రాఘవేందర్ రాజు, లక్ష్మణ్ యాదవ్ , జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కురువ నరేష్ యాదవ్, సిరాజ్ ఖాద్రి,చంద్రశేఖర్ , బ్లాక్ కాంగ్రెస్ శ్రీనివాస్ గౌడ్,శివ శంకర్ గౌడ్ , యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుసల్మాన్ , హన్వాడ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ , తాహేర్ అబ్దుల్ రజాక్,చంద్రమౌళి ముజాహిద్,జాకీర్ , ఫాక్రుద్దీన్ ,రమేష్ నాయక్,కావలి గోపాల్ , దివిటిపల్లి మురళి, పాల్గొన్నారు.

## ఫ్యూడల్ భావజాలానికి కేసీఆర్ నిదర్శనం ధరణి : ఈటెల

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనం ధరణి పోర్టల్ అని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ముందు బిజెపి కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.సర్కారు దుర్మార్గానికి, దాష్టకానికి రాష్ట్రంలో వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి సీనియర్ నాయకులు ఎన్ వెంకటేష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లేమాయే నిరుద్యోగ యువకులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఎక్కడ పాయని బిజెపి పార్టీ నాయకుడు ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మ చారి, బలాత్రిపుర సుందరి, మండల అధ్యక్షుడు నాగరాజు, పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 సర్వీస్ లో ఉద్యోగాలు

జడ్చర్ల టౌన్ : ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ అత్యవసర సేవల యందు పనిచేయుటకు ఈఎంటి మరియు పైలెట్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించబడునని ఉమ్మడిజిల్లా ఇంచార్జ్ ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు,

అర్హతలు : ఈఎంటి పోస్టుకు, సైన్స్ గ్రూపులో డిగ్రీ,(డిప్లమో ఇన్ ఈఎంటీ, బీఎస్సీ (బి జెడ్ సి), బీఎస్సీ ( నర్సింగ్), బీఫార్మసీ, డి ఫార్మసీ, జిఎన్ఎమ్), ఇతర ఫార్మా మెడికల్ కోర్సులు చేసిన వారు అర్హులు ఎంపికైన అభ్యర్థులు తెలంగాణలో ఎక్కడైనా, పనిచేయాల్సి ఉంటుంది, వయస్సు 30, సంవత్సరాల లోపు ఉండాలి,

పైలట్ పోస్టులు (డ్రైవర్) : పైలెట్ పోస్టులకు పదో తరగతి పాస్ అయిఉండి, వయసు 35 సంవత్సరాలు ఉండాలి, హెవీ లైసెన్స్ కలిగి ఉండి, బ్యాడ్జినెంబర్ ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు తెలంగాణలో ఎక్కడైనా పని చేయాలి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 24/0 2/ 2023, రోజున డిఎంహెచ్‌వో, కార్యాలయం వీరన్నపేట,108, కార్యాలయం, మహబూబ్నగర్ జిల్లా,యందు సంప్రదించగలరు,పూర్తివివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు, 9581517828, 7330959764ను సంప్రదించాలని కోరారు.

## 'కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి'

మిడ్జిల్ : ప్రభుత్వము అందత్య నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కృష్ణ కుమార్ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోనీ వల్లపు రావు పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది దేవయ్య ,జంగయ్య, అంజలి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీని వెనక్కి తీసుకోవాలి : కోదండరామ్



ఆత్మకూర్ : కెమికల్ ఫ్యాక్టరీ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణను పరిగణనలోకి తీసుకోవాలని, ఇథనాల్ ఫ్యాక్టరీని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ప్రభుత్వాన్ని కోరారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో చేపడుతున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని నిరసిస్తూ చిత్తనూరు పరిసర గ్రామాల ప్రజలు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర ఈనెల 11న బయలుదేరి 178 కిలోమీటర్లు నడిచి మంగళవారం ఆత్మకూరు పట్టణంలో ముగింపు సభ నిర్వహించారు. ఈ సభలో కోదండరామ్ మాట్లాడుతూ. మరికల్ మండలం చిత్తనూరు గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీని అభినందించారు. ప్రజలంతా ఏకమై పది రోజులు పాదయాత్రగా వివిధ గ్రామాలను తిరుగుతూ సంఘటితంగా తమ పోరాటాన్ని నిర్వహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నట్లు చెప్పారు. ఫ్యాక్టరీ విషయంలో మొదట ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోవాలన్నారు. మోసపూరితంగా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. అదే విధంగా ఈ ఫ్యాక్టరీలో బియ్యం, మొక్కజొన్న, చెరుకు రసంతో తయారు చేసిన ఆయిల్‌ను పెట్రోల్‌లో కలుపుతారని తెలిపారు. ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థ పదార్థాల వల్ల సమీప ప్రజలకు వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. కంపెనీని వెంటనే వెనక్కి తీసుకోవాలని, అనుమతి ఇవ్వొద్దని కోరారు. ప్రజల పోరాటానికి జన సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పద్మ, రైతు సంఘం కౌన్సిల్ సభ్యులు నీతూ, ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## షర్మిల క్షమాపణ చెప్పాలంటూ హిజ్రాల నిరసన



జడ్చర్ల : వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు హిజ్రాలపై నోరు పారేసుకుందంటూ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని జడ్చర్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో హిజ్రాలు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ధర్నా నిర్వహించిన హిజ్రాలు మాట్లాడుతూ ఇటీవల పాదయాత్ర చేపట్టిన వైఎస్ఆర్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు షర్మిల తమను అవమానించేలా బహిరంగంగా కొజ్జాలంటూ మాట్లాడిందని తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన షర్మిల బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## గడ్డివాముకు నిప్పు ...



మిడ్జిల్ : గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు పెట్టడంతో రెండు ట్రాక్టర్ల గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామంలో మంగళ వారం ఉదయం చోటుచేసుకుంది. బాధితుడు లక్ష్మయ్య తెలిపిన ప్రకారం మండలంలోని మసి గుండ్లపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు లక్ష్మయ్యతన ఐదు ఆవుల కోసం నాగర్ కర్నూల్ జిల్లా మాదారం నుండి 2 ట్రాక్టర్ల గడ్డిని కొనుగోలు చేసి తన వ్యవసాయ పొలంలోని గడ్డివామును ఏర్పాటు చేసుకున్నారు. మసి గుండ్లపల్లి వెంకటాపూర్ గ్రామాల మధ్యల ఉన్న తన వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. గడ్డివాముతో పాటు రోడ్డు పక్కన చెట్లు కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న రైతు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు తన వ్యవసాయ పొలంలోని బోరు మోటర్‌తో గడ్డివామును నీళ్లతో చల్లార్చారు. రైతుకు సహాయంగా మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొర్రా రవికుమార్ రైతుకు మంటల ఆర్పడానికి సహాయపడ్డారు. నిప్పు పెట్టిన వ్యక్తిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మరియు రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీ చైతన్య హై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్



జడ్చర్ల టౌన్ : జడ్చర్ల పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు క్లాసులు నిర్వహి స్తున్నారని ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ మంజులకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య హై స్కూల్ లో ఏడవ తరగతి వరకే పర్మిషన్ ఉన్నందున వారు 8,9 తరగతులు కూడా నిర్వహి స్తున్నారని తెలిపారు. అలాగే 2023 ,24 ,వ విద్యాసంవత్సరానికి గాను పదో తరగతి అడ్మిషన్లు కూడా తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇలా అనుమతి లేకుండా తరగతులు నిర్వహించడం తో భవిష్యత్తులో విద్యార్థులకు ఇబ్బందులు ఎదు రవుతాయన్నారు. విద్యార్థులు నష్ట పోతారని, ఎంఈఓ గారికి తెలియజేస్తూ శ్రీ చైతన్య హై స్కూల్ పై చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఎంఈఓ ఆఫీస్, డీఈఓ ఆఫీస్, ను ముట్టడించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శ్రీ చైతన్య హై స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు,జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మణ్, కృష్ణ, మధు, శంకర్, నరేష్, రవి పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆకస్మిక తనిఖీ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఏనుగొండ మౌలాలిగుట్ట వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వివరాలను డబుల్ బెడ్ రూమ్ ఈ ఈ వైద్యం భాస్కర్ తో అడిగి తెలుసుకున్నారు. మౌలాలి గుట్ట వద్ద మొదటి విడత 588 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరుకాగా, వాటిలో ఇప్పటివరకు 216 పూర్తయ్యాయని తెలిపారు. 264 ఇండ్లు ప్లాస్టరింగ్ పూర్తయ్యాయని గుర్తుచేశారు. 89 బ్రిక్ వర్క్ పూర్తయ్యాయని కలెక్టర్ కు తెలిపారు. 2 వ విడత చేపట్టిన 84 గృహాలలో 64 గృహాలు స్లాబ్ పూర్తి కాగా, మరో 20 బ్రిక్ వర్క్ దశలో ఉన్నాయని ఈ ఈ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో బ్లాక్ లో ఎన్ని ఇండ్లు ఉన్నాయని? అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన విషయమై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మౌళికవసతుల ఏర్పాటుపై ప్రభుత్వానికి ఇదివరకే ప్రతిపాదనలు పంపించినట్లు హౌసింగ్ ఈఈ జిల్లా కలెక్టర్‌కు వెల్లడించారు. మౌలాలిగుట్ట డబుల్ బెడ్ రూమ్ వద్దకు వచ్చే రహదారి, సీవరేజ్, అప్రోచ్ రహదారులు ,తదితర వివరాలన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దశలో చేపట్టిన 84 ఇళ్ళకి సంబంధించిన మిగిలిపోయిన 20 ఇండ్ల స్లాబ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను తక్షణమే అప్లోడ్ చేయాలని మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ పార్థ సారథిని ఆదేశించారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, ఏఈ విజయకుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, అర్బన్ తహసీల్దార్ పార్థసారథి, ఆర్ఐ చైతన్య, సర్వేయర్ రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

# పుస్తకం ఒక జ్ఞాన దీపిక

- నవతెలంగాణ బుక్ హౌస్ ప్రారంభం
- ప్రభుత్వ న్యాయవాది బి. జనార్ధన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన సమాజంలో నేడు మందు సెల్ ఫోన్ వాడకం ద్వారానే మనుషులు పతనం అవుతున్నారని, పుస్తకం ఒక జ్ఞాన దీపికగా వాడిన వారు మేధావులు అవుతున్నారని ప్రభుత్వ న్యాయవాది బి. జనార్ధన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ లో నవ తెలంగాణ పబ్లిషర్స్ హౌస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచం మనుషుల చేతుల్లో ఒక చిన్న గ్రామంగా కనబడుతుందన్నారు. నవ తెలంగాణ పత్రిక వారు నేటికీ పుస్తకాలు మనుషుల జీవితాన్ని తీర్చిదిద్దడానికి జ్ఞాన దీపికలుగా



ఉపయోగపడతాయని గుర్తుచేశారు. నమ్ముతూ పుస్తక కేంద్రాలు నడపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మందు మనుషులను బానిసలుగా తయారు చేస్తే సెల్ ఫోన్లు కుటుంబాలకు కుటుంబాలు నాశనం కావడానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రపంచ రెడ్ డే సందర్భంగా భగత్ సింగ్ జీవిత చరిత్రతో కూడిన పుస్తకం విడుదల చేశారు. దానిలో చర్చలో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నేటికీ ప్రతి ఒక్కరు అభివృద్ధిలో సాహిత్యం ఎంతో కీలక భూమిక పోషిస్తుంది అన్నారు. మతోన్మాద సాహిత్యానికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య సాహిత్య విస్తృతంగా చర్చ జరగాలని వారు కోరారు. పుస్తకం ఒక టార్చ్ లైట్ లాంటిదని చీకటిలో కూడా విజయాలు సాధించే జ్ఞానం అందిస్తుందన్నారు. భగత్ సింగ్ జీవిత చరిత్ర ఆయన చూపిన బాట దేశానికి ఒక్క మార్గదర్శిని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగపతిరావు డాక్టర్ విజయ్ కాంత్, సీనియర్ నాయకులు ఆర్ రాంరెడ్డి, కే గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు పట్టణ సీపీఐ(ఎం) నాయకులు చంద్రకాంత్ నాయకులు ప్రశాంత్,పద్మ,అనురాధ,రాజ్‌కుమార్,సతీష్, ప్రవీణ్, ప్రజా సంఘాలనాయకులు,నవతెలంగాణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు న్యాయం జరిగేనా ?

- లక్షలు విలువ చేసే ప్లాట్లు 90 వేల కేనా..
- అనుమతులు లేని నిర్మాణాన్ని విజిలెన్స్ అధికారులు ఆపగలరా ..

నవ తెలంగాణ- జడ్చర్ల

పట్టణంలోని మౌలానా అబ్దుల్ కలాం కాలనీ లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణం పనులను అధికారులు నిలిపివేశారు. ఇటీవల అవినీతి జలగలు పేదలను వదలని గద్దలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్ పనులను నిలిపివేశారు. కానీ సదరు ప్లాట్లను నిజమైన యజమానుల దగ్గర కేవలం 90 వేల రూపాయలు ఇచ్చి లక్షల విలువ చేసే ప్లాట్లను కొట్టేసిన సదరు వ్యాపారుల పై అధికారులు చర్యలు తీసుకుంటారని కొందరు ప్రశ్నిస్తున్నారు. పేదలు



ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాలపై కన్నేసిన కొందరు 133 గజాల రోడ్డుపై ఉన్న విలువైన స్థలానికి కేవలం 90 వేలు ఇవ్వడంపై పలు విమర్శలు వస్తున్నాయి. నిత్యం లక్షల్లో వ్యాపారం చేసే వ్యాపారులు ఇలాంటి పనులు చేయడంపై ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే జడ్చర్ల పట్టణంలో కొందరు అక్రమార్కులు పేదల ప్లాట్లను చట్టాలలోని లొసగులతో డబల్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తుంటే సమాజంలో మంచి వ్యక్తులుగా వ్యవహరిస్తూ నలుగురితో మంచివారిగా పేరు తెచ్చుకున్న కొందరు వ్యాపారులు కూడా ఇదే బాట పట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అందరూ చేస్తున్నారు మేం చేసే తప్పేంటి అనుకున్నారో ఏమో ఇలా పేదల ప్లాట్లపై నోటరీలతో వాలిపోతున్నారు.

నవతెలంగాణ స్పందన

ఇప్పటికైనా ఇన్ఫోసిమెంట్ అధికారులు మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి తిరిగి ఆ పటాలను పేద వారికి పెంచాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు.

**పనులు ఆపేసాం**

పట్టణంలో అబ్దుల్ కలాం కాలనీలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్ పనులను ఆపేసి నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చాం.

కమిషనర్ మహమ్మద్ షేక్



## ఉద్యాన పంటలతో రైతులు అభివృద్ధి చెందాలి : కలెక్టర్

**వనపర్తి రూరల్ :** ఉద్యాన పంటలు పండించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో బెంగళూరులో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యానవన పంటల మేళాపై వైజ్ఞానిక ప్రదర్శనకు వెళ్తున్న రైతుల బస్సును జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞాన యాత్రలో వనపర్తి జిల్లా నుంచి 25 మంది ఉద్యాన రైతులు పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయ ఉద్యాన పంటల మేళా 2023లో అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పూలు, సుగంధ ద్రవ్యాలు, సుగంధ తైలాలు, కొత్తరకం పంటలలోని వైవిధ్యత, ఆధునిక పంటల సాగు విధానాలు , దిగుబడి, ప్రామాణికత, శాస్త్రీయ పద్ధతిలో అన్ని రకాల పంటలను వివిధ క్షేత్రాలలో రైతులు నేరుగా చూసి శాస్త్రవేత్తలతో సలహాలు సూచనలు అక్కడికక్కడే పొందుతారని పేర్కొన్నారు. రైతులు శిక్షణ పొంది ప్రదర్శనలో చూపిన కొత్త అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలను సాగు చేసి లబ్ది పొందాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్, ఉద్యాన అధికారులు సురేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ



**వనపర్తిరూరల్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలోని చాంబర్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి హుజాయిబ్ అహ్మద్‌ఖాన్‌నుజిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి మంగ ళవారం కలిశారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేప ట్టిన తర్వాత జిల్లా న్యాయస్థానంలోని చాంబర్లో మొదటిసారిగా కలిసి ఆయనకు పూలబొకే అందజేశారు.జిల్లాకు సంబంధించిన పలు శాంతి భద్రతల విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం కిరణ్ కుమార్ , జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ ,డీఎస్పీ ఆనంద్ రెడ్డి , ఎస్సై యుగంధర్ రెడ్డి ఉన్నారు.

## డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేయండి



**వనపర్తి :** విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు. మంగళవారం క్యాన్సర్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించగా విద్యార్థులసమస్యను తెలుసుకునేందుకు డ్రాప్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన ఆదేశాను సారం ప్రిన్సిపాల్ మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల ,నాగవరం కళాశాల ప్రిన్సిపాల్ అరుణ జిల్లా కలెక్టర్‌ను కలిసి మంగళవారం డ్రాప్ బాక్స్‌ను అందజేశారు గ్రీవెన్స్ బాక్సులు కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కళాశాలలో 393 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో రాజేందర్ గౌడ్ గ్రీవెన్స్ అధికారి శ్రీకాంత్ , డీపీఆర్ఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు రెండు జాగిలాలు



**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా పోలీసు శాఖకు రెండు నూతన పోలీసు జాగిలాలను కేటాయించడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరస్తులను పసిగట్టడంలో జాగిలాలు నిరంతరం విధులు నిర్వహిస్తూ ఉన్నాయని, జిల్లాలో ఎన్నో రకాల కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో పోలీసులు, జాగిలాల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. జిల్లాలో పోలీసు జాగిలాల సంఖ్య ఇప్పుడు నాలుగు చేరుకుందని వాటికి సంబంధించిన ఆహార ఆరోగ్య నియమాల విషయాలలో ఇప్పుడున్న వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ వాటి సేవలను సద్వినియోగపరుచుకోవాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచించారు ఈ జాగిలాల యొక్క పేరు గోల్డి ,టామీలుగా పెట్టడం జరిగిందన్నారు. ఇవి హైదరాబాద్లోని మొయినాబాద్‌లో ఎనిమిది నెలల శిక్షణ పూర్తి చేసుకుని ఉన్నాయని టామీ కాకర్ స్పైనల్ జాతికి సంబంధించిన జాగిలాలని వీటి వయసు 11నెలలు అని ఇది నార్కో డ్రగ్స్ మాదక ద్రవ్యాలను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొంది నైపుణ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. జిల్లాకు గోల్డి బెల్జియం మేలనైజ్ జాతికి సంబంధించిన జాగిలమని వయసు 11 నెలలు ఇది వివిఐపి వీఐపీ వచ్చే సమయంలో ఎక్స్ ప్లోజివ్ బాంబులను గుర్తించే విషయంలో శిక్షణ పొంది ఉన్నదని తెలిపారు . జాగిలాల నుంచి ఎస్పీ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

**వీపనగండ్ల :** 'కంటివెలుగు'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంగినేనిపల్లి సర్పంచ్ మౌలాలీ, ఎంపీటీసీల జిల్లా ఫోరం అధ్యక్షులు ఇంద్రగంటి వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సంగినేనిపల్లిలో 'కంటివెలుగు' కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. అనంతరం వారు కంటి పరీక్షలు చేయించు కున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శ్వేత,పంచాయతీ కార్యదర్శి శ్యామ్, గ్రామస్తులు సత్యనారాయణ గౌడ్, రామచంద్రయ్య గౌడ్, మీసాల కురుమయ్య , నాగరాజు ,నర్సింహారెడ్డి, వేణుమాధవ్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల దొంగ పట్టివేత



**పెబ్బేరు :** మండలంలోని రాంపురం గ్రామం ఆంజనేయస్వామి ఆలయంలో చోరీకి గురైన విగ్రహాల దొంగను పట్టుకున్నట్లు ఎస్సై జగదీష్ రెడ్డి తెలిపారు. గత 15వ తేదీన శివస్వాముల ఇరుముడి సందర్భంగా రెండు విగ్రహాలు చోరీకి గురైన విషయం తెలిసిందే. వాటిని అదే గ్రామానికి చెందిన బుడగ జంగాల కొండపల్లి శివకుమార్ అనే వ్యక్తి దొంగతనం చేసినట్లు తెలిపారు. సోమవారం రోజు శివకుమార్ పట్టుకొని విగ్రహాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మంగళవారం ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర కేసును త్వరితగతిన చేదించినందుకు ఎస్సై, పోలీసులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బసవరాజ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరస్వామి జాతర ప్రారంభం

**ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలో వెలసిన పరమేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం మాదిరిగా మూడు రోజులు నిర్వహించే ఈ రథోత్సవంలో మొదటి రథోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం మొదటి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమశివుడిని ఉంచి మైదానంలో లాగడం ఆనవాయితీ. కార్యక్రమం మంగళవారం రాత్రి మైదానంలో జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లురామకృష్ణ ,పురప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**చిన్నంబావి :** మండలంలోని కొప్పునూర్ మాజీ సర్పంచ్ వడ్డెమాన్ బాలస్వామి భార్య వడ్డెమాన్ నాగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రి జూపల్లి కొప్పునూరులోని వడ్డెమాన్ నాగమ్మ భర్త మాజీ సర్పంచ్ వడ్డెమాన్ బాలస్వామిని,ఆయన కుమారులు మోహన్, కుమార్ ,వెంకటేష్ , కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూపల్లి తో పాటు బీచుపల్లి యాదవ్, సర్పంచ్ రంజిత్ కుమార్, పసుపుల నరసింహ, ధర్మతేజా , వడ్డెమాన్ బిచ్చన్న, తగరంశ్రీను , వడ్డెమాన్ కురుమయ్య , వడ్డెమాన్ నరసింహ ,వడ్డెమాన్ విజయ్, విష్ణు వర్మ , కురుమయ్య , లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పోరాటాల పురిటిగడ్డలో..

# నేలకొరిగిన ధ్రువతార 'నరసింహ'



వామపక్ష ఉద్యమాలకు పురిటిగడ్డ అయినా వీపనగండ్ల మండలంలో పీపుల్స్ వార్ నక్సలైట్ల అరాచక శక్తుల చేతిలో బాంబు దాడికి గురై నేలకొరిగిన ధ్రువతార కామ్రేడ్ నరసింహను స్మరించుకుంటూ నేడు ఆయన 32 వర్ధంతి సందర్భంగా..1991 ఫిబ్రవరి 22వ తేదీన రాత్రి 7:15 గంటల ప్రాంతంలో నరసింహకు దురుదినంగా భావి ంచ వచ్చు. ఆ రోజు ఆ సమయంలో నరహంతక పీపుల్స్ వారి చేతిలో తనప్రాణం పోతుందని గ్రహించలేని నరసింహ తన చెల్లెలి పెళ్లికి వచ్చి పీపుల్స్ వారు విసిరిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ సందర్భంలో ఈ ఘటన జరగ డానికి సీపీఎం పార్టీ విశిష్టత ఈ ప్రాంతంలో తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మన ముం దుకు తీసుకురావడం జరుగుతుంది. సీపీఎం ఉద్యమాలకు బల మైన కేంద్రంగా వీపనగండ్ల మండలం.భూ పోరా టాలకు పురిటిగడ్డ ఈ ప్రాంతంలో భూస్వాముల ఆగడాలను ఎదిరి ంచి భూ పోరాటాలు నిర్వ హించి వారికి వ్యతిరేకంగా హరిజన ఊశయ్య తూంకుంట గ్రామానికి చెందిన భూమిలో భూస్వాములైన టువంటి కొండ బాలకృష్ణారెడ్డి కన్నుగప్పి ఆయన వేసిన వరి చేనును పేదలు అందరూ కలిసి తెల్లార్లే కోసి నూర్పిడీ చేసి ధాన్యం సంచులకు పోసి తీసుకు పోయినటువంటి పెద్ద పోరాట చరిత్ర ఇక్కడిది. ఆ సందర్భంలోనే ఇక్కడ ఎర్రజెండా ఎత్తి ఇక్కడి ప్రజలు తమ హక్కులను సాధించుకున్న పరిస్థితి. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఈ నియోజకవర్గానికి ఉన్నది కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యం కొంత మేరకు తగ్గి భూస్వాముల ఆగడాలు ఇక్కడ పెరిగిపోయాయి. ఆ సందర్భంలోనే 1978 ప్రాంత ంలో తూంకుంట భాస్కర్‌రెడ్డి కొప్పునూరు బిచ్చారెడ్డి తదిత రుల నాయకత్వంలో సీపీఎం ప్రజా యువజన సంఘం అయినా డీవైఎఫ్ఐ తూంకుంటలో ఏర్పాటు చేసి ప్రజలను సమీకరించే ఆలోచనలో ముందుకు సాగారు. 1982 ఆ ప్రాంతంలో తూముకుంటలో హరిజన్ ఊశయ్యకి ఎకరన్నరా భూమిని ప్రభుత్వం ఇచ్చింది. అప్పట్లో ఈయనతో పాటు ప్రభుత్వ భూమిని దాదాపు 50 మందికి పైగా హరిజనులు, బీసీలకు భూ పట్టాలు పంపిణీ చేశారు. అయితే పట్టాలు పేదల చేతిలో భూమి మాత్రం భూస్వామి చేతిలో ఉండేది. ఈ విషయాన్ని తూముకుంట భాస్కర్‌రెడ్డి గమనించి పేదలందరినీ సమీకరించి అదే గ్రామానికి చెందిన భూస్వామి కొండ బాలకృష్ణారెడ్డి దగ్గర ఉన్న భూమిని వద లమని అప్పట్లో కోరగా ఆయన దానికి ససేమిరా అనడంతో పేదల అందరిని కూడగట్టి ఎర్రజెండా నాయకత్వంలో ఆ భూమిలో వేసిన పంటను పేదలు అందరూ ఒక పథకం ప్రకారం పంటను కోసి నూర్పిడి చేసుకొని సంచుల ద్వారా ఆ ధాన్యాన్ని హరిజన ఊశన్న , కొంతమంది పేదలు తీసుకు పోవడం జరిగింది. ఆరోజు తూముకుంట గ్రామంలో సీపీఎం పార్టీ ఎర్రజెండాలు చేతభూని గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.దీంతో అప్పటికే ఆ పంట కోయకుండా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్న భూస్వామి కొండ బాలకృష్ణారెడ్డి పోలీసులను ఆశ్రయించి కేసులు పెట్టారు. అయినా వాటికి జంకకుండా అప్పటి నుంచి ఈ ప్రాంతంలో ఎర్రజెండా ప్రాబల్యం పేదలకు అండగా నిలిచింది. సంగినేనిపల్లి , బొల్లారం, వీపనగండ్ల, గోవర్ధనగిరి, రేమద్దుల, కల్వరాళ్ల , తెల్లరాళ్లపల్లి , కేతపల్లి, జమ్మాపురం తదితర గ్రామాల్లో ఎర్ర జెండా సహకారంతో పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహి ంచారు.ఈ క్రమంలో నియోజకవర్గంలో సీపీఎం పార్టీ విస్తరిస్తూ వచ్చింది.1985–86లో విపరీతమైన కరువు ఉ మ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తాండవిస్తుంది అద ే క్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో సాగు, తాగునీటికి నీరు లేక ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం కరువుకు నిలయమై గుక్కెడు గంజి లేక పేదలు వలసలు వెళ్లి తమ బ్రతుకులను ఈడుస్తున్న క్రమం. ఈ క్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమి టీ ఆదేశానుసారం పాటూరి రామయ్య ,నర్రా రాఘవరెడ్డి ,మోటూరు హనుమంతరావు, భీమిరెడ్డి , నరసింహారెడ్డిలు ఇక్కడ పర్యటించి వారి సలహాలతో అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమానికి పట్టుగొమ్మగా నిలిచింది. ప్రజా పోరాటాలు నడుస్తున్న సందర్భంలో విద్యార్థి ఉద్యమంలోకి అమరుడు నరసింహ తన వంతు పాత్రగా ఆకర్షితుడై కార్యక్రమాలు నిర్వహి ంచేవాడు. 1988 ఆ ప్రాంతంలో వీపనగండ్ల ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర కరువులో ఉన్న ప్రజానీకం వారి బిడ్డలు రూ.60ల ఫీజులు కట్టాలని యజ మాన్యం అడుగగా దానికి వ్యతిరేకంగా ఫీజులు కట్టలేరని అంటూ విద్యార్థులు యజమానానికి వ్యతిరేకంగా పెద్ద పోరాటం నిర్వహించారు. ఆ పోరాటానికి ఎస్ఎఫ్ఐ నాయ కులుగా ఉన్న నరసింహ, ఎన్. బాలస్వామి, ఏటూరి కురుమ య్యలు నాయకత్వం వహించి ఆ ఫీజులు కట్టకుండా నిరో ధించారు. నరసింహ అంచలంచెలుగా ఎదుగుతూ పెబ్బేరు కళాశాలలో చదువు కుంటూ అక్కడ విద్యార్థులకు జరుగు తున్న అక్రమాలకు అరాచకాలకు వ్యతిరేకంగా సమ స్యలపై విద్యార్థులను కూడగట్టి పోరాటాలు నిర్వహించారు. కళాశాలలో ఎన్నికలు జరపాలని కళాశాల యజమాన్యం నిర్ణయించడంతో మతోన్మాదఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ ఆ ఎన్నికల్లో తలపడ్డాయి. అప్పట్లో జరిగిన విద్యార్థి యూనియన్ల ఎన్నికల్లో నరసింహ నాయకత్వంలో ఎస్ఎఫ్ఐ ప్యానల్ ఘనవిజయం సాధిం చింది. దాంతో పోరాట స్ఫూర్తి కలిగిన నరసింహ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీకి ఎన్నికయ్యారు. కర్నూలులో డిగ్రీ చదువుతూ అక్కడ కూడా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీలో మెంబర్‌గా ఉండి విద్యార్థులకు నాయకత్వం వహిస్తూ వచ్చారు. 1989లో అప్పటి ప్రభు త్వాలు పీపుల్స్ వారు జనజీవన స్రవంతిలో కలవడానికి అనుమతి ఇవ్వడంతో వారు జనజీవన స్రవంతిలోకి రావడం జరిగింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సీపీఎం పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలను ఎలాగైనా నాశనం చేయాలని ఉద్దేశంతో స్థానికంగా ఉన్న భూస్వా ములు పీపుల్స్‌వార్ నక్సలైట్లను ఆశ్రయించారు.కొల్లాపూర్ నియోజకవర్గం లోని రేమొద్దుల , తూముకుంట, వీపనగండ్లలో సీపీఎం పార్టీకి పట్టుగొమ్మగాఈ ప్రాంతాలలో ఉండే నాయకులు, కార్యక ర్తలను టార్గెట్ చేసు కున్నారు. దీనికోసం భూస్వా ములను ఆశ్రయించి వారి అండ తో కార్యకర్తలను మట్టు పెట్టడానికి చేసినటువంటి క్రమంలో నరసింహ చనిపో యేటందుకు ముందే అనేక మందిపై నక్స లైట్లు దాడులు చేయడం జరిగింది. 1991 ఫిబ్ర వరిలో అమరుడు నరసింహ చెల్లెలి పెళ్లి వాళ్ల కుటుం బా న్ని నిర్ణయించు కున్నారు. అయితే ఆ కుటుంబంలో ము గ్గురు ఆడపిల్లలు, నరసింహ ఒక్కడే మగబిడ్డ. తనచిన్న చెల్లెలి పెళ్లికి తప్పక రావాల్సిన ఆవ శ్యకత ఏర్పడింది . సీపీఎం పార్టీలో వీపన గండ్లకు చెందిన నరసింహగట్టి కార్యకర్తగా ఉండేవాడు . దీన్ని గ్రహించిన నక్సలైట్లు ఆయనను అంతమొందించేందుకు పన్నాగం పన్నారు.ఫిబ్రవరి 22న నరసింహ కోసం మాటు వేసిన నక్సలైట్లు తన ఇంటికి భోజనం చేయడానికి రాత్రి 7 గం టల సమయంలో వెళ్ల గా ఇంటిపై బాంబులతో దాడి చ ేశారు.నరసింహ తన ఇంటి వెనుక భాగం నుంచి పారిపో వడానికి ప్రయత్నం చేయగా నక్సలైట్లు గుండాలు బాంబు విసరడంతో నరసింహ తలవెనుక భాగంలో బలంగా పడ డంతో కుప్పకూలి అక్కడి కక్కడే మరణించారు. దీంతో ఒక్క సారిగా గ్రామంమొత్తం ఉలిక్కిపడి బోరున విలపించింది. నరసింహ చనిపోయి 32 సంవత్సరాల సందర్భంగా ఆయ న్ని స్మరించుకుంటూ వర్ధంతిని నిర్వహిం చుకోవడంతో పాటు ఆయన ఆశయాల్ని కొనసాగించి నప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని ఆశిస్తూ..

– నల్ల పోతుల బాలస్వామి

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బీ వెంకటేష్, ఆర్యన్‌రమేష్



ఆత్మకూర్‌లో..



వనపర్తిలో..

**వనపర్తి డెస్క్ :** భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బీ వెంకటేష్, ఆర్యన్ రమేష్‌లు అన్నారు. మంగళ వారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జీఎస్ భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో సీపీఎం మండల కమిటీ సభ్యులుడీ నరసింహ అధ్యక్షతన రెడ్ బుక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ బుక్ డే సందర్భంగా భగత్ సింగ్ దేశ స్వాతం త్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. భగత్ సింగ్ చరిత్రను పార్టీ కార్యకర్తలకు వివరించారు. మహనీయుల చరిత్ర దేశప్రజలకు వివరించా లన్నారు.అంతకుముందు భగత్‌సింగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమ ంలో సీపీఎం మండల నాయకులు బుచ్చన్న, ఎస ఎఫ్ఐ జిల్లా సహాయ కార్య దర్శి రాఘవ, సుధాకర్ అంజి, చందు, ప్రత్యూష, జీ. రవి, చిన్న, విష్ణు, నాగరాజు,తిరుమలేష్, అశోక్, యుగంధర్, కమలాకర్, జీ. వెంకటేష్‌లు పాల్గొన్నారు.

**పుస్తకావిష్కరణ**

రెండు బుక్ డే సందర్భంగా విప్లవ కెరటం భగత్ సింగ్ పుస్తకాన్ని మదనపురం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ రాజు ఆవిష్కరించారు. మంగళవారం ఈ మదనపురం మండల కేంద్రంలో రెడ్ బుక్కు దేను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ దేశవ్యాప్తంగా ఈరోజు కారల్ మార్క్స్ పార్టీ ప్రణాళిక పుస్తకాన్ని ,భారత స్వాతం త్ర్యోద్యమంలో బ్రిటిష్ వారికి వెన్నులో వణుకు పుట్టిం చిన భగత్ సింగ్, కారల్ మార్క్స్ మహనీయుల పుస్తకాలను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. వారి చరిత్రలను ప్రతి ఒక్కరూ చదివి వారి ఆశలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఏం వెంకట్రాములు, కే వెంకటేష్, కే చిన్నయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే**

**ఆత్మకూర్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రెడ్ బుక్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు భాను అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్ ,భాను, రోహిత్ ,భాను ప్రకాష్ , అరవింద్ , విద్యార్థులు పాల్గొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో ..**

**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెడ్ బుక్స్ డే నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి డీ కురుమయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజ నేయులు హాజరై మాట్లాడుతూ 1848 ఫిబ్రవరి 1న కార్ల్ మార్క్స్, ఎంగెల్స్ కలిసి కమ్యూనిస్టు ప్రణాళికను కమ్యూనిస్టు లీగ్ ఆధ్వర్యంలో లండన్ లో మొట్టమొద టిసారిగా విడుదల చేశారన్నారు. దీని ఆధారంగా ప్రపంచమంతా ఫిబ్రవరి 21న ఎర్ర పుస్తక దినో త్సవం జరుగుతుందన్నారు. భారత దేశంలో మొట్ట మొదటి మార్క్సిస్ట్ మేధావి భారత విప్లవయోధుడు భగత్ సింగ్ జీవితం ఆలోచనలు అనే అంశంపై ఆయన పుస్తకాలను విస్తృతంగా అమ్మి ఆ విషయా లపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం నాయకులు పట్టణ కమిటీ సభ్యులు జీ. మదన్ పరమేశ్వర చారి, శాఖ కార్యదర్శు గంధం గట్టయ్య , ఏ మహేష్ , జీ మహేష్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ లక్ష్మి , మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉమా సీపీఎం నాయకులు నందిమల్ల రాములు , సీఐటీయూ నాయకులు వెంకటరెడ్డి , గోపాలకృష్ణ , బీసన్న పాల్గొన్నారు.

## సింగిల్ విండో అభివృద్ధికి తోడ్పడాలి

**వీపనగండ్ల :** రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సింగిల్ విండో అభివృద్ధికి తోడ్పడాలని తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ కోరారు. మంగళవారం మండ లంలోని తుంకుంట సింగిల్ విండో సొసైటీ కార్యాల యంలో డైరెక్టర్ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విండో చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. డైరెక్టర్లు మాట్లాడుతూ ఇతర బ్యాంకుల్లో ఇనాం భూములకు, ప్రభుత్వభూములకు రైతులకు పంట రుణాలు అంది స్తున్నారని, డీసీసీ బ్యాంకులో రుణాలు ఇవ్వడంలేదని చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్తానని చైర్మన్ తెలి పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, పెంటయ్య, నరసింహ, హుస్సేన్, కార్యదర్శి రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంపై అవగాహన



**చిన్నంబావి :** శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని అయ్యవా రిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వా రం బాలల సంఘాల ప్రతినిధుల ఆత్మవిశ్వాసంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రామిక వికాస కేంద్రం మండల కోఆర్డినేటర్ మీసాల మహేష్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం అనేది ఒక వ్యక్తి జీవితంలో స్వతంత్రంగా, ఆశావాదంగా, సానుకూలంగా భావించేలా చేస్తుందన్నారు. పిల్లలు తమ సామర్థ్యాలపై నమ్మకంగా ఉన్నప్పుడు మరింత ప్రేరణశక్తిని అనుభవిస్తారన్నారు. కార్యక్రమంలో బాలల సంఘాల ప్రతి నిధులు , ఎస్వీకే సిబ్బంది హైమావతి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా : మాజీ మంత్రి

**పెబ్బేరు:** కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే విధంగా భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలకు రాహుల్ గాంధీ చెప్పబోయే హామీలను ప్రతి గడపకు చేర్చడం కోసం తలపెట్టిన పాదయాత్ర పెబ్బేరు మండలంలో మంగళవారం పలు గ్రామాల్లో కొనసాగింది. మహా పాదయాత్ర జిసుగురు , బుడిదపాడు, ఈర్లదిన్నె పెంచకలపాడు, మునగా మనిదీన్నె జనుపల్లి గ్రామాల మీదుగా యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగామాజీమంత్రి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అది ప్రజా ప్రభుత్వమని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, నిత్యావసర ధరలు తగ్గిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయవాడ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, చల్లా హరిశంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్యం నరసింహ నాయుడు , బిచ్చన్న, నరేందర్, శివ, శ్రీనివాస రెడ్డి , సుధాకర్ రెడ్డి, నరేష్ , వెంకట స్వామి , మాధవరెడ్డి, మహేశ్వర్ రెడ్డి , హనుమంత్ రెడ్డి , ఎన్ ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, జీ ప్రవీణ్, దిలీప్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జోడో అభియాన్ యాత్ర

**కొత్తకోట :** హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా మూడోరోజు మంగళవారం కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. అధిక ధరలతో సతమతమవుతున్న మహిళలు ప్రదీప్‌గౌడ్‌తో వారి గోడును వెళ్లబోసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంపన్నులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకే పూర్వ వైభవం రాబోతుందని అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాధాకృష్ణారెడ్డి, టీపీసీసీ ఓబీసీ ఉపాధ్యక్షులు టిసి శ్రీనివాస్, టీపీసీసీ మైనార్టీ కార్యదర్శి అంజాద్ అలీ, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులుషఫీ అహ్మద్, మాజీ సీడీసీ చైర్మన్ శేఖర్ రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్, రామకృష్ణాపురం సర్పంచ్ లతా శివరాములు, రాష్ట్ర కార్యదర్శి మారెన్నగారి మహేష్, కొత్తకోట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి, ఎంఎస్‌యూఐ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని ప్రవీణ్ కుమార్,కొత్తకోట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చాంద్ పాషా, కొత్తకోట బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల సీనియర్ నాయకులు గుంత రమణ, ముమ్మళ్ళపల్లి కురుమూర్తి, కనిమెట్ల సాయన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు గంగాధర్, బాలరాజు, మురళి, అక్కి జనార్దన్ గౌడ్, నరేష్, అశోక్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

- జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలంపాష



**ఆత్మకూర్ :** సేవా కార్యక్రమలలో ముందుండాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలంపాష అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో వికాస్ డిగ్రీ కళాశాల వికాస్ జూనియర్ కళాశాల, ప్రతిభ ఒకేషనల్ పారా మెడికల్ కాలేజీ విద్యార్థులకు యూనియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కళాశాల రిజిస్ట్రేషన్ ,యూత్ రెడ్ క్రాస్ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ ఖాజా కుత్బుద్దీన్ ఆదేశాల మేరకు.. వనపర్తి జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులకు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవ కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. విద్యార్థులకు రెడ్ క్రాస్‌లో పాల్గొనేందుకు రెడ్ క్రాస్ నియమాలు, సూత్రాలను ,మానవతా నిష్పక్షకతలను, స్వతంత్ర సేవ ఐక్యత ,విశ్వజనీయత సూత్రాలను పాటిస్తూ స్వతంత్రంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అజిత్ మిశ్రా జనరల్ సెక్రటరీ కె మదన్మోహన్, రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ మియాపురం రమేష్ సూచన ఆదేశాల మేరకు విద్యార్థులకు సభ్యత్వం చేయించారు. సభ్యత్వ రుసుము రూ. 40లు తీసుకోవాలన్నారు . అలాగే కళాశాల రిజిస్ట్రేషన్ నిమిత్తం సభ్యత్వం రూ.400లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రాజేందర్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ దైవదినం, ప్రతిభ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ బషీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల :** కాంగ్రెస్ హయాంలోనే కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి అని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మండలంలోని తుంకుంటలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి జూపల్లి హాజరై మాట్లాడుతూ నియోజకవర్గం ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు, మౌలిక సదుపాయాలు, సీసీ రోడ్లు ,డ్రైనేజీలు ,రోడ్ల నిర్మాణం, మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల మరమ్మతులు, తాగునీరు తదితర సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు వివరించారు. తూంకుంట అభివృద్ధికి తనవంతు కృషి చేసినట్లు పేర్కొన్నారు. తను చేసిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే వారికి ప్రజల అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, సీనియర్ నాయకులు, మదన్ మోహన్ రావు, సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు



**నవతెలంగాణ- అచ్చంపేట**
ఉప్పునుంతల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంసానిపల్లి లొ పదొవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను రాష్ట్ర పర్యవేక్షక బృందం సభ్యులు శ్రీ సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారిన ప్రశ్న పత్రం పైన విద్యార్థుల యొక్క అవగాహనను పరిశీలించి, బ్లూ ప్రింట్ ప్రకారం విద్యార్థులకు ప్రశ్నల వారీగా అభ్యాసం చేయించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను అన్ని సబ్జెక్టుల లలో పరిశీలించారు. విద్యార్థులు ఇంకా మెరుగు పడాల్సిన అవస రం ఉందన్నారు. సీ గ్రేడు విద్యార్థులపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయులకు చెప్పారు. వెనుకబడిన విద్యార్థులు సీ గ్రేడు విద్యార్థుల పట్లవారు అనుసరిస్తున్న బోధనా అభ్యసన విధానాలు, రా బోవు పబ్లిక్ పరీక్షలలో ప్రశ్నల స్థాయిని అనుసరించి ప్రాక్టీస్ చేయించాలని సుచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో పిచికారి



**నవ తెలంగాణ -బిజినేపల్లి**
మండలంలో ప్రాంతీయ వ్యవసాయపరిశోధన సంస్థ పాలెం డ్రోన్ వాలిడేషన్ టీం డాక్టర్ దివ్యవాణి, మాధురి, డాక్టర్ ఎం శంకర్ గ్రామంలో వేరుశనగలు డ్రోన్ సాయంతో పిచికారిపై క్షేత్ర ప్రదర్శన చేశారు. డాక్టర్ దివ్యరాణి రైతులకు వివరించారు. డాక్టర్ సుజాత ప్రధాన శాస్త్రవేత్త నూన గింజలు మాట్లాడుతూ.. నూనె గింజల సాగుపై వివరించారు. అదేవిధంగా డ్రోన్ ఉపయోగం వ్యవసాయ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. డాక్టర్ ఎం శంకర్ వేరుశనగలు సస్యరక్షణ చర్యపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, ప్రస్తుత పరిస్థితుల్లో డ్రోన్ ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. డ్రోన్ పని చేయు విధానాన్ని ఎంత ఎత్తులో మందులను పిచికారి చేస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణువర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వివేక్‌కు సన్మానం

**నవతెలంగాణ -పెంట్లవెల్లి**
మండల కేంద్రంలో మంగళవారం రాజకీయ పార్టీ మిటింగ్‌కు హాజరైన డాక్టర్ వివేక్‌ను మాలమహానాడు, మాదసి కుర్వ జిల్లా కమిటీ అధ్యర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా నాయకులు హనుమంతు, మాదసి కురువ జిల్లా నాయకులు ధర్మయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, మాదసి కురువ నాయకులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టల్ ఇన్స్పెక్టర్ విక్రమ్



**నవతెలంగాణ- అచ్చంపేట**
వివిధ రకాల పోస్ట్ ఆఫీస్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోస్టాఫీసు కార్యాలయం లో పోస్ట్ ఆఫీస్ లో ఖాతా ఓపెన్ మేళా నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ మాట్లాడారు. పట్టణం, పల్లె ప్రజల చెంతకు పోస్ట్ ఆఫీస్ సేవలు విస్తారించాలని ఉద్దేశంతో ప్రతి పోస్ట్ ఆఫీస్ కేంద్రంలో ఈనెల 20 నుంచి 24 వరకు పోస్టఆఫీస్ కేంద్రాలలో ఖాతా ఓపెన్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. కేవలం 500 రూపాయలతో సేవింగ్ ఖాతా ఓపెన్ చేసి ఏటీఎం సౌకర్యం వినియోగించుకోవచ్చని సూచించారు. కిసాన్ వికాస్ పత్రం పిక్స్‌డిపాజిట్ కింద పదిసంవత్సరాల ఏడునెలలకు పెట్టిన డబ్బులకు రెండితల డబ్బులు పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కిష్టయ్యగౌడ్, పర్వతాలు, రాజేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, ఖాన్, యాదయ్య, నవీన్, జాంగిర్, సోమ్లా తదితరులు ఉన్నారు.

## మాణిక్ రెడ్డిని గెలిపించండి: టీఎస్‌యూటీఎఫ్



**నవతెలంగాణ- పెంట్లవెల్లి**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిక్షణకోసం ఎమ్మెల్సీగా టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డిని గెలిపించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డా ఎం శ్రీధర్‌శర్మ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో వివిధ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మార్చి 13న జరుగనున్న మహబుబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పి.మాణిక్ రెడ్డి 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు విద్యారంగ సంక్షేమం కోసంపాటుపడుతున్న వ్యక్తి అని శాసనమండలికి ఎమ్మెల్సీగా ఎన్నికైతే మరిన్ని సమస్యల పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో జిల్లా కార్యదర్శులు పి.మహేశ్‌బాబు కె.శంకర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేశ్ నాయక్, బి.రాజేశ్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, శ్రీరాంనాయక్ చంద్రమౌళి, బి.రాముడు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సిమెంట్ విరాళం

**నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి**
మండలంలోని జొన్నల బొగుడలో నూతనంగా నిర్మిస్తున్న టెంపు ల్‌కు సాతాపూర్ గ్రామానికి చెందిన మాజీ కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ యువ నాయకుడు గుజ్జలపరమేష్ మంగళవారం 35 సంచుల సిమెంట్‌ను విరాళంగా అందజేశారు. తమగ్రామాల్లో నిర్మించే ఆలయని ర్మాణానికి అడగగానే 35సంచుల సిమెంటును విరాళంగా ఇచ్చి నందుకు హర్షన్న, తాలూకా యువనాయకుల రవినాయక్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మండల నాయకులు పుట్టపోగు మధు, రాము, పరుష్ రాము, రాజు, కురుమయ్య, గ్రామస్తులు గుజ్జల పరమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపద్బాంధవుడు ద్యాప నిఖిల్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నవతెలంగాణ - ఊర్కొండ**
ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు ద్యాప నిఖిల్ రెడ్డి అని.. కష్టాల్లో ఉన్న ఎంతో మందికి చేయూతనందిస్తూన్నారని, కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, షైబాజోద్దీన్ లు అన్నారు. మంగళవారం మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన అబ్దుల్ వహబ్(45) ఇటీవలే గుండె పోటుతో మృతి చెందారు. కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని ద్యాప నిఖిల్ రెడ్డికి తెలియజేయడంతో తక్షణసాయంగా బాధిత కుటుంబాలకు రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ అజహార్, నాయకులు శ్రీశైలం, అమేర్, కైసర్, షాకీర్, మధు, మాసూమ్, మల్లేష్, అక్బర్, ఆరిఫ్, అమ్ము అల్తాఫ్, జహంగీర్, మహమూద్, రియాజ్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు

**నవతెలంగాణ- కందనూలు**
కంటి వెలుగు శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో కంటివెలుగు శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జిరాజేష్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలలో అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కంటి వెలుగు శిబిరములో సబ్ జైల్లోని 17 మంది ఖైదీలతో పాటు, ముగ్గురు న్యాయమూర్తులు, న్యాయవాదులు సిబ్బంది అందరం పరీక్షించుకొని కంటిఅద్దాలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా జడ్జి కారాగారంలో సందర్శించి ఖైదీలకోసం ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఖైదీలకు కావాల్సిన అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని జైలు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జీ స్వరూప, జిల్లా



వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, జైలర్ నాగరాజ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రధాన న్యాయవాది మధుసూదన్‌రావు, జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, న్యాయవాదులు రాంబాబు, శ్రీరాం, ఆర్యన్, మెడికల్ ఆఫీ సర్లు డాక్టర్ నారాయణస్వామి, సురేష్, హేమలత, హెల్త్ సూపర్వైజర్ కేశవులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారుడి వ్యాపార వివరాలు మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి : కలెక్టర్



**నవతెలంగాణ- కందనూలు**
ప్రతి ఒక్క లబ్ధిదారుడి వ్యాపార వివరాల ఫొటోలతో మొబైల్‌యాప్‌లో అప్‌లోడ్ చేసి నాలుగు రోజుల్లో పూర్తిచేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ లో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో దళితబంధు లబ్ధిదారుల వ్యాపార వివరాలు దళితబంధు ప్రత్యేక మొబైల్ యాప్‌లో ఫొటో అప్‌లోడ్‌పై అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. శిక్షణ సమావేశంలో కలెక్టర్ మా ట్లాడుతూ..జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు, పైలె ట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసిన చారకొండ మండలంలోని 1708 యూనిట్లకు 170 కోట్ల రూ పాయల నిధులతో గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. దళితబంధు పథకం ద్వారా వివిధ రకాల వ్యాపారాలు, వివిధ రకాల వాహ నాల ద్వారా ప్రతి నెలా ఎంత ఆదాయం వస్తున్నది, జీవన స్థితిగతుల్లో ఏమై నా మార్పు వచ్చిందా వారి ఆదాయ వివరాలను సేకరించి మొబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్‌లాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, డీఆర్డీవో ఏవోనటరాజ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమి షనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ టాలెంట్ టెస్ట్

- డీఈవో గోవిందరాజులు

**నవతెలంగాణ-బిజినేపల్లి**
విద్యార్థుల్లో ఉన్న సైన్స్ ప్రతిభను గుర్తించేందుకే జిల్లావ్యాప్తంగా సైన్స్ టాలెంట్ టెస్టను నిర్వహి స్తున్నట్లు డీఈవో గోవిందరాజులు అన్నారు. ఈ నెల 28న జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలస్థాయి స్టాలిన్‌టెస్టను జిల్లా వ్యాప్తంగా అన్నిమండలాల కేంద్రాల్లో నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం బిజినపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన హాజరై సైన్స్‌టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను ప్రారంభించి, విద్యార్థులకు అందజేసి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 20 మండలాల్లో ప్రాథమి కోన్నత, ఉన్నత ప్రతి పాఠశాల నుంచి ఆరోతరగతి నుంచి పదోతరగతుల వరకూ ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి 2020మంది విద్యార్థులకు నేడు సైన్స్ టాలెంట్‌టెస్ట్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయ డం లక్ష్యమన్నారు. నేడు జిల్లాలోని 20 మండలాలలో ఉన్నత పాఠశాలలో జాతీ య సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28ను పురస్కరించుకొని మండల స్థాయి సైన్స్ టా లెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఆరోతరగతి నుంచి పదో తరగతి వరకు తరగతికి ఇద్దరు చొప్పున మొత్తం 2020మంది విద్యార్థులు పా ల్గొనడం జరిగిందని, పాల్గొన్న విద్యార్థుల నుంచి తరగతికి ఇద్దరు చొప్పున 20 మండలాల నుంచి 200 మంది విద్యార్థులు ఈ నెల 27న జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాల జిల్లా కేంద్రంలోని నిర్వహించబోయే జిల్లా స్థాయి సైన్స్‌టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు నాయక్, సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు

**నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి**
మండలానికి చెందినదండు రాములమ్మ అనే మహిళ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ జిల్లాకేంద్రంలోని గాయత్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు మంగళవారం గాయత్రి హాస్పిటల్‌కి వెళ్లి చికిత్స పొందుతున్న దండు రాములమ్మను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి మనో ధైర్యం కల్పించి, వైద్యులతో సంప్రదించి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు దండుచంద్రయ్య, తగిలి శ్రీనివా సులు, మల్లయ్య, దండు రాములు తదితరులు ఉన్నారు.
**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని నారాయణ పల్లి గ్రామానికి చెందిన దేవమ్మ ఆటోలో ప్రయాణిస్తుండగా ప్రమాదం జరగడంతో నాగర్ కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలిసిన గౌరమ్మ చంద్రయ్య యాదవ్ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితురాలిని, కుటుంబాన్ని పరామర్శించి, బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినది ఆమె తెలిపారు.

# సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజర్ పై ఎంపీపీ ఆగ్రహం

- సమావేశానికి రాని అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు

**నవతెలంగాణ - తిమ్మాజీపేట**
ప్రతి మూడు నెలలకు ఒకసారి జలగాల్సిన మండల సర్వసభ్య సమావేశం విద్యుత్, వ్యవసాయం, వైద్యశాఖల సమీక్షతో సమావేశం ముగిసింది. ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం తిమ్మాజీపేటలోని రైతువేదిక కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఒకవైపు సమావేశం విధిగా నిర్వహించాల్సి ఉండడం, మరో వైపు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వల్ల సందిగ్ధంలో పడ్డారు. ఎట్టకేలకు సమావేశం మందిరానికి ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జెడ్పిటిసి దయాకర్ రెడ్డి ఎంపీడీవో కరుణశ్రీలు నిర్ణిత 11 గంటల సమయానికి ముందే చేరుకున్నారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలంటే సమావేశానికి ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమావేశం ప్రారంభం కాగానే విద్యుత్ సమస్యపై చర్చించారు. విద్యుత్ ఏఈ సాయన్న గౌడ్ యధావిధిగా మండల సమావేశానికి ముందు తాను రాసిచ్చిన స్క్రిప్టునే సభలో చదివి వినిపించారు. అధికారపక్ష సభ్యులతోపాటు విపక్ష సభ్యులు కరెంటు సక్రమంగా రావడం లేదని ఆరోపించారు. ఇంతకు విద్యుత్ సరఫరా ఎన్ని గంటలు వస్తుందని సభ్యులు ఏఈనీ ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల 18పంటల పాటు ఉచిత కరెంటు ఇవ్వాలని ఆదేశించిందని తిమ్మాజీపేట మండలంలో అంతరాయం కారణంగా 13 గంటలే ఇస్తున్నామని ఏఈ సమాధానం ఇచ్చారు. వరి పంటకు కచ్చితంగా ప్రభుత్వం సూచించిన విధంగా విద్యుత్ సరఫరా ఇవ్వాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి ఏఈ సాయన్న గౌడ్ కు సూచించారు. వైద్య శాఖ అంశంపై పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్వప్న తమ శాఖకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ పంటలకు సంబంధించిన వివరాలను ఆయన సభ్యులకు వివరించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్యపై చర్చించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కేతన్, మిషన్ భగీరథ అధికారులు ఎవరూ సమా వేశానికి రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీపీ వారిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో కరుణశ్రీకి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ టీసీ సభ్యులు దయాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పోటీ పరీక్షలు



**నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి**
సైన్స్ డే పరీక్షను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మదిలేటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొని పోటీపరీక్షను రాశారని , ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ప్రధానోపాధ్యాయులు అంజయ్య , నరసింహ, శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యాయులు నందీశ్వర్, నిరంజన్ ,శేఖర్ గౌడ్, భాస్కర్, షాహినా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ప్రారంభం



**నవ తెలంగాణ -వెల్దండ**
మండలంలో ఏర్పాటుచేసిన ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని మంగళవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎన్నారై భరత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ప్రారం భానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో వెల్దండ జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి గడ్డ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.గత ఆరు నెలలుగా ప్రతి తండాలో ప్రతి గ్రా మంలో నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేశానని అన్నా రు. ఆమనగల్ , వెల్దండ లో ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాలను ప్రారం భించామని త్వరలోనే కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తానని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం తలరాత మారు స్తానని, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు తనకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ,నాయకుల సురేష్ రెడ్డి , గిరిజన సంఘం అధ్యక్షులు పంతు నాయక్ , రమేష్ నాయక్ , రమేష్ గౌడ్ ,జగన్, చంద్ర శేఖర్, రవి ,మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి,కొండల్ యాదవ్, ఆయా మండలాల గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాతృభాషతో భవిష్యత్



**నవతెలంగాణ- పెంట్లవెల్లి**
మండలపరిధిలోని జటప్రోల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీ య మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించా రు. మాతృభాషతోనే ఇతర భా షలను అధ్యయనం చేయవచ్చని, తద్వారా భవిష్యత్‌ను బంగారు మయం చేసుకోవచ్చని చిమ్మపూడి ఫౌండేషన్ సాహి తీ సాంస్కృతిక సేవాసంస్థ జిల్లా సంచాలకులు, కవి, రచయిత వేదార్థం మధుసూదన శర్మ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పుర స్కరించుకొని జటప్రోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సంస్థతర పున పద్యపఠన పోటీలు, కంఠస్థ పోటీలు నిర్వహించి, ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మోహన్ రాజు, కృష్ణయ్య, శ్రీనివాసులు, జాను, మంజుల పాల్గొన్నారు.
**బల్మూరు:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని గట్టుతుమ్మెన్ ప్రాథమికోన్నత పాఠశాలలో పద్యపఠనం, పదాల అంత్యాక్షరి, పాటలు, కవితలు, చిత్రలేఖనం, సామెతలు, పద్యాలు చూడకుండా రాయడం, కథలు చెప్పడం, తెలుగు సంవత్సరాలు తదితరలు పోటీలను పాఠశాలలో నిర్వహించి బహుమతులను అందజేశారు. బహుమతులు, ప్రశంసాపత్రాలు గెలుపొందిన చిన్నారులు మేఘన, వైష్ణవి, చందు, వీరేష్, రాము, సునిత, లక్సిక, రామ్ చరణ్, అక్షిత, హరీష్, రాజు, చందన, జ్ఞానేశ్వరి, విలాసిని, శివశంకర్, శరత్, వాణిశ్రీ ఉన్నారు.

## జూనియర్ లైన్మెన్ పోస్టులకు అవకాశం కల్పించాలి : బీఎస్ఎఫ్




**నవతెలంగాణ- కందనూలు**
జూనియర్ లైన్మెన్ పోస్టులకు అవకాశం కల్పించాలని బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ అన్నారు. మంగళవారం బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మార్చి 8 నుంచి ప్రభుత్వం టీఎస్ఎస్పీడీసీఎల్‌లో లైన్మెన్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడంలో భాగంగా ప్రస్తుతం ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ద్వితీయ సంవత్సరం 2021-2023 చదువుతున్న విద్యార్థులు గతంలో వేరే కోర్సులు చేసి ఆ కోర్సులలో ఉపాధి అవకాశాలు లేవన్నారు. మళ్లీ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులు చదివితే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంతోమంది 18 సంవత్సరాల నిండిన విద్యార్థులు చదువుతున్నారన్నారు. వీరి హాల్ టికెట్ల నెంబర్లతో జూనియర్ లైన్మెన్ పోస్టులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు జూనియర్ లైన్మెన్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులు చదివే విద్యార్థులు నెల రోజులు అయితే సర్టిఫికెట్లు పట్టుకొని మళ్లీ నోటిఫికేషన్లకోసం ఎదురు చూడాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం , విద్యుత్ శాఖ మంత్రి సంబంధిత అధికారులు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు జూనియర్ లైన్మెన్ పోస్టులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలు కలుపుకొని సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారమయ్యే విధంగా ప్రభుత్వానికి తెలియజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు మధు, నరేష్, మోహన్, శ్రీకాంత్ గౌడ్, అశోక్, కార్తీక్, శివ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరించుకుందాం

- మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి

**నవతెలంగాణ - తిమ్మాజిపేట**
నిరు పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజల సమస్యలన్నీ పరిష్కరించుకుందామని మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాళ్లచెరువుతండా మంగళవారం హత్ సేహత్ జోడోయాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భూస్వాముల నుంచి భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన ఘనత మాజీ ప్రధానమంత్రి అని ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. సోనియాగాంధీ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించింది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయకులు తప్ప ప్రజలు బాగుపడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలన్నా పక్కగృహాలు నిర్మించుకోవాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలు వురు కాంగ్రెస్‌లో చేరడంతో వారికి నాగం జనార్దన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, తాడూరు జెడ్పీటీసీ సభ్యురాలు రోహిణి, జిల్లా కార్యదర్శి అర్థం రవి, మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఉస్మాన్ మాధవులు, లక్ష్మీనారాయణ, నాగసాయిలు, తాడూరు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ యాదయ్య, శంకర్‌నాయక్, శంకర్, శ్రీను, రూప్‌సింగ్, హనుమంతు, ఆర్ శంకర్, ఆర్ పాండు, ఆర్ రవి, కే రాజు, శివరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయాలి

- టీయూడబ్ల్యూజే-హెచ్143 రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఇంచార్జి అబ్దుల్లా ఖాన్



**నవతెలంగాణ - కందనూలు**

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం పాత్ర కీలకమైనదని, అల్లం నారాయణ ఉద్యమ స్ఫూర్తిని జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుకు తీసుకెళ్లాలని ఉమ్మడి జిల్లాలో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే-హెచ్143 అధ్యక్ష,కార్యదర్శులను ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జి అబ్దుల్లా ఖాన్ అన్నారు. మంగళవారం హిమాలయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 రాష్ట్ర నాయకత్వం ద్వారా అందిన ఆదేశాల ప్రకారం.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లాలో తన కార్యవర్గాలను ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా గోవర్ధన్ గౌడ్, ఆంధ్రప్రభ బ్యూరో, ప్రధాన కార్యదర్శిగా రవికుమార్, టీవీ 5 జిల్లా బ్యూరోఎంపికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా టీయూ డబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్, సాక్షి అచ్చంపేట. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా చంద్ర శేఖర్ రావు, టీవీ5, నాగర్ కర్నూల్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్ గౌడ్ సాక్షి, నాగర్ కర్నూల్ టీఈఎంజేయూ (తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్) జిల్లా గౌరవ అధ్యక్షులుగా శేఖరా చారి , నాగర్ కర్నూల్ బ్యూరో,జిల్లా అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్ టీవీ9 నాగర్ కర్నూల్,ప్రధాన కార్యదర్శిగాసత్యం ఏబీఎన్ కొల్లాపూర్ లను ఎంపిక చేస్తూ ప్రకటించారు. వనపర్తి జిల్లా అధ్యక్షులుగా పోతుల రాము, దిశ ప్రధాన కార్యదర్శిగా నగేష్ ఎన్టీవీ ను ఎంపిక చేశారు. నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా ఆనంద్ కుమార్ గౌడ్, సాక్షి ప్రధాన కార్యదర్శిగా పృథ్వీరాజ్, మన తెలంగాణను ఎంపిక చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగామహబూబ్ పాషాను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ఫిబ్రవరి 7వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెండవ మహాసభను విజయవంతంగా జరుపుకున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలలో సమన్వయంతో ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. తెలంగాణ ఉద్యమంలో అల్లం నారాయణ సైన్యంలో ఉద్యమించిన జర్నలిస్టులు అదే స్ఫూర్తితో జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుకు వెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ జిల్లా గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ తమకు నాగర్ కర్నూల్ జిల్లా బాధ్యతలు అప్పగించిన అధ్యక్షులు అల్లం నారాయణకి, కార్యదర్శి మారుతీ సాగర్‌కి, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన పదవులను పదవిగా భావించకుండా బాధ్యతగా స్వీకరిస్తున్నామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలాలను కేటాయించే విధంగా కృషి చేస్తామన్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహాసభల విజయవంతానికి కృషి చేసిన మన తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అహ్మదుల్లా ఖాన్, సాక్షి టీవీ రిపోర్టర్ రామ్ లక్ష్మణ్ లను శాలువాలతో సన్మానించారు. విలేకరుల సమావేశంలో ఐజేయూ నాయకులు మహమ్మద్ రావుఫ్, జెమిని సురేష్, ఉమా శంకర్, టీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, తెంజు జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖర చారి, టీయూడబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు ఎం,చంద్రశేఖర రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, తెంజు జిల్లా అధ్యక్షులు ఖానాపురం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీ యజమానిపై కఠిన చర్యలు

**నవతెలంగాణ- మరికల్**

మండలంలోని మంగళవారం బడిబయట పిల్లల గుర్తింపు సర్వేలో భాగంగా ఇటుక బట్టీల యజమానులతో ఎంఈవో అంజలిదేవి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 6 నుంచి 14 సంవత్సరాల బాలలకు విద్యను అందించేందుకుగాను ఆయారాష్ట్రాల ఉపాధ్యాయు లను కేటాయించి వారికి విద్యను అందించాలని తెలియజేశారు. అదేవిధంగా 18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి వారిని పనిలో పెట్టుకున్నట్లయితే యజమానులపై చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ ప్రవీణ్‌కుమార్, రాఘవేందర్‌నాయుడు, సీఆర్‌పీ అరుణ, శివకుమార్, మాసన్న పాల్గొన్నారు.

## నేటి నుంచి నట్టల నివారణ టీకాలు

**నవ తెలంగాణ- నర్వ**

నేటి నుంచి మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని పశువైద్యాధికారి అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 22 నుంచి 28 వరకు నిర్వహించడం జరుగుతుదని, ఈ అవకాశాన్ని గొర్రెల, మేకల పెంపక యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామావారీగా 22న రాయికొడు, కుమార్ లింగం పల్లి,పెద్దకడ్మోర్, 23న లంకాల, ఎల్లంపల్లి, లక్కర్‌దొడ్డి, 24న రాంపూర్, బెక్కర్‌పలి, యాంకీ, 25న నర్వ, కొత్తపల్లి, కల్వాల్, 27న జక్కనపల్లి, పాతర్ చెడు, ఉందేకోడ్, 28న రాజుపల్లి, జంగంరెడ్డిపల్లి, సీపూర్‌గ్రామాల్లో నట్టలనివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: టీడీపీ

**నవ తెలంగాణ- నారాయణపేట టౌన్**

ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకుడు దామ రగిద్ద మండలం కన్దేన్పల్లి ఉపసర్పంచ్ రాములుయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైఎస్‌ఆర్సీపీ నాయకులు చేసిన దాడిని టీడీపీ తరపున ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడుకు ప్రజల నుండి వ చ్చే ప్రజాదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దుర్మార్గమైన చర్యకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి నీచమైన పనులను చేయడం మానుకోవాలని అన్నారు.

## పేకాట స్థవరంపై పోలీసుల దాడి

**నవ తెలంగాణ -ఊట్కూర్**

పేకాట స్థవరం పై పోలీసు దాడి చేసి రూ. 4850 వేలు నాలుగుమొబైల్స్53 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రాములు తెలిపిన వివరాల ప్రకారం పుక్కులోని శ్రీరామ్‌నగర్ ఆంజనేయ స్వామిగుడి సమీపంలో మూడు ముక్కలు ఆట ఆడుతున్నారని సమాచారంతో ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వెళ్లి అక్కడ చూడగా పదిమంది వ్యక్తులు గుమ్మగుడి మూడు ముక్కలాట ఆడుతూ కనిపించారన్నారు. వారిని విచారించగా చందాపురం శంకరప్ప, అన్నవ రంసోలాపురం, సతీష్‌కుమార్ మౌలాలి, కుమ్మరి నరసిం హదొడ్డి, గోవిందుమల్లేపల్లి, ఉషప్ప కూలి శేఖర్, మల్లెపూల తిప్పన, కర్రే తిమోనోల రాములు నుంచి 4850లతోపాటు మొబైల్ 453 ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**నవతెలంగాణ- కృష్ణ**




అక్రమంగా తరలిస్తున్న 71 గోవా మద్యం సీసాలను ఎక్సైజ్ చెక్‌పోస్ట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని మంగళవారం రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఎక్సైజ్‌చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా వరంగల్‌కు చెందిన రాజేష్ కా రులో 71గోవా రాష్ట్ర మద్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నాట్లు తెలి పారు. రాజేష్‌పై కేసునమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఎక్సై జ్ పోలీసులు జె వెంకటొరెడ్డి, కవిత, మల్లన్నగౌడ, సయ్యద్ పాషా ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**నవ తెలంగాణ- నర్వ**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు ఎం రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రారంభించిన ఎస్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు 40 వేలు విలువచేసే స్పోర్ట్స్ టీ షర్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడలపై దృష్టి సారించి రాణించాలన్నారు. యువత చెడు వ్యసానాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించి గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకు రావాలన్నారు. క్రికెట్ గవర్నమెంట్ పోటీలను ఎంపీపీ జయరాములు, సర్పంచ్ సంధ్యఉప సర్పంచ్ వీణావతి పాటు ఇతర పార్టీల నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 15 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

**నవ తెలంగాణ -నారాయణపేట టౌన్**

జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్‌లో మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి 15 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్ మూడో తేదీ నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు గట్టి ప్రణాళికలు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ప్రత్యేక బస్సులు, నిరంతరం విద్యుత్తు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్ల మూసివేత, ఫ్లయింగ్ స్క్వాడ్ అవసరమైన మేరకు ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని ఆదేశించారు. పెస్టి సెంటర్లో సీసీ కెమెరాలు ఉండేవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 19 సెంటర్లు ఎంపిక చేయడం జరిగిందని అదేవిధంగా పదోతరగతి పరీక్షల నిర్వహణకు 38పరీక్ష కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఫ్యాన్లు మరుగుదొడ్లు, తాగునీరు ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో లియాఖత్ అలీ, ఇంటర్మీడియట్ నోడల్‌అధికారి రియాజ్ హుస్సేన్, డీఎస్పీ సత్యనారాయణ, పోస్టల్, ఆర్టీసీ శాఖ నుంచి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫంక్షన్ హాల్ నిర్మాణపనుల పరిశీలన

**నవతెలంగాణ -ధరూర్**

మండల పరిధిలోని గుడ్డెందొడ్డి, మాల్‌దొడ్డి, ద్యాగదొడ్డి, నర్సన్‌దొడ్డి, చింతరేవుల గ్రామాల్లో బీసీ, ఎస్సీ, మైనార్టీలకు సంబంధించిన మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్స్ ఫంక్షన్‌హాల్స్ కొనసాగుతున్న పనులను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఏ నియోజకవర్గంలో లేనివిధంగా గద్వాల నియోజకవర్గానికి సీఎంకేసీఆర్ సహకారంతో ప్రత్యేక నిధులతో బీసీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సంబంధించిన వారికి వివాహ శుభకార్యాలయాలు జరుపుకోవడానికి మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్, ఫంక్షన్‌హాల్స్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. పేదల వివాహ శుభకార్యాలు చేసుకోవడానికి త్వరలో అందుబాటులో తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, వైస్‌ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ విజయ్ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, ప్రభాకర్‌గౌడ్, హనుమంతురెడ్డి, అంజిసాగర్, ఈశ్వర్, నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి



నారాయణపేట టౌన్‌లో..



తిమ్మాజీపేటలో..

**నవతెలంగాణ -నారాయణపేట టౌన్**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గుర్రం చిన్న కేశవరెడ్డిని అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కేవలం పీఆర్టీయుకే సాధ్యమని అన్నారు. మంగళవారం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ బొమ్మనుపాడు కోట కొండలోని పాఠశాలలో పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జిల్లాలకు ఉపా ధ్యాయుల కేటాయింపులో 317జీవో ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దశలవారీగా రిటైర్డ్ ప్రమోషన్ల ద్వారా ఉమ్మడి జిల్లాలో ఏర్పడే ఖాళీలలోకి పంపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పించి అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం లక్ష్మారెడ్డి, దామరగిద్ద మండల అధ్యక్షుడు రఘువీర్, సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంభులింగం, రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, నర్సింగ్ పాల్గొన్నారు.

**తిమ్మాజీపేట:** ప్రభుత్వ విద్యారంగం బలపడాలంటే పిఆర్టియు టిఎస్ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి గుట్టం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి రవీంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో పిఆర్టియు టిఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి మద్దతుగా పిఆర్టియు టిఎస్ జిల్లా శాఖ పక్షాన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఆవంచ కేజీబీవీ తిమ్మా జిపేట జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జెడ్పీ హెచ్‌స్ గొరిట పాఠశా లలో ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలను సాధించే సంఘాన్ని బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పత్రిక సంపాదక వర్గ సభ్యులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి, డోకూర్ రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్‌పవార్, ప్రధాన కార్యదర్శి కె.తిరుపతయ్య, మండల అసోసియేట్ అధ్యక్షుడు ఇబ్రహీం, జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, ప్రశాంత్‌కుమార్, ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధాన ఉపాధ్యాయులుశ్రీనివాస్ రెడ్డి, నరేందర్, మండల శాఖ అధ్యక్షుడు బాబురావు, బిజినేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, చంద్రశేఖర్‌పాల్గొన్నారు.

**వంగూరు :** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ ఉపాధ్యాయ శాసనా మండలి ఎన్నికలు పీఆర్‌టీయూ అధికార అభ్యర్థిగా పోటీచేస్తున్న గుర్రం చెన్నకేశవరెడ్డికి మద్దతుగా మండలంలోని వివిధ పాఠశాలలో ఉన్న ఉపా ధ్యాయులు మద్దతు తెలిపారని మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ పాల్గొని గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తేనే ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి, రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటొరెడ్డి, మల్లయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కిష్టా రెడ్డి, రఘునాథ్‌రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కాకం మల్లేష్, జంగ్‌నాయక్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణిపాల్‌రెడ్డి, శ్రీకాంత్, శేఖర్, ఉదయ్, మహేష్, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**నవ తెలంగాణ- నర్వ**

మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభించిన క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాటి శ్రీహరితోపాటు కాంగ్రెస్ అధికారప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తులసిరాజుయాదవ్, పీసీసీసీ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలపై ఆసక్తి చూపడం సంతోషకరమన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, వివేక్ వర్ధన్‌రెడ్డి, అయ్యప్ రెడ్డి, శరణప్ప,శ్రీనివాస్,బీసం రవికు మార్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పప్పుశనగలు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

**నవతెలంగాణ -ఉండవల్లి**

రైతులు పండించిన పప్పుసెనగ పంటను పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయమార్కెట్ యార్డులో పప్పుశనగల కొనుగోలుకేంద్రాన్ని మార్కెట్ యార్డ్‌చైర్మన్ సువర్ణమ్మ ప్రారంభించారు. అలంపూర్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు అధైర్యపడకుండా ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర రూ. 5335వేలు చొప్పున మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తుందని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రైతులు కాంతరెడ్డి, బిస్సల్లి మద్దిలేటి తదితరులు రైతులు మాట్లాడుతూ.. రైతులు ఎన్ని క్వింటాళ్ల పప్పుసెనగలు తెచ్చిన ఒకేసారి తూకాలు వేసేవిధంగా చూడాలని వారు తెలిపారు. యాసంగిలో పండించిన పప్పు చెలిగా రైతులకు వసతులు కల్పించాలని వారు కోరారు సకాలానికి కాళీ బస్తాలు. నీటి వసతులు రవాణా సౌకర్యాలకు లారీలు ఫ్యాక్చర్ నమోదు రాత్రి వేళలో పందుల బెడద లేకుండా విద్యుత్ సౌకర్యాలు తదితర వంటివి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు రఘురెడ్డి, కార్యనిరణాధికారులు భాషకేశవరెడ్డి, మార్కెట్‌యార్డ్ సెక్రెటరీ అనిల్ కుమార్ మార్కెట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్

**నవతెలంగాణ- అలంపూర్**

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ సూచించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని అక్బర్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రం 8వ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మనోరమవెంకటేష్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఇస్తున్న పోషకపదార్థాలు, ఎత్తులు, బరువుల రిజిస్టర్‌ను, నేర్పిస్తున్న ఆట, పాటలకు సంబంధించిన అంశాలను అంగన్‌వాడీ మాధవిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలకు పోషకపదార్థాల ఆవశ్యత గురించి ఆరోగ్య పరిస్థితుల గురించి అవగాహన కల్పించాలని, ప్రభుత్వం తరుపున అందిస్తున్న వాటికి పిల్లలకు, బాలింతలకు, బాలింతలకు విధిగా అందజేయాలని చైర్ పర్సన్ తెలిపారు. అనంతరం అక్బర్ పేటలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పనులను పరిశీలించారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికపుడు పారిశుద్ధ్యపనులు పూర్తి చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయ్యమ్మ, అంగన్ వాడీ మాధవి, ఆయా రజియా బీ, శానిటరీ ఇన్స్ పెక్టర్ సామేలు, వర్క్ ఇన్స్‌పెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే



**నవతెలంగాణ-ధరూర్ :**

జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద రెడ్ బుక్ డే సందర్భంగా భారత విప్లవ కెరటం భగత్ సింగ్ పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ పుస్తకాన్ని సామూహిక పఠనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు ప్రణాళికను ఫిబ్రవరి 21 న ఆవిష్కరించి ప్రపంచానికి పరిచయం చేసిన రోజు అని అప్పటి నుండి రెడ్ బుక్ డే ప్రతి సంవత్సరం నిర్వహిం చుకుంటున్నారని తెలిపారు. నేటి యువత భగత్ సింగ్ లాంటి నాయకుల జీవితాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమస్యలపై పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ జి రాజు నాయకులు విజయ్ కుమార్ ఆంజనేయులు సవారన్న మహేష్ వెంకటస్వామి భగవంతు గంగన్న నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్:** మండల కేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీ రాజు హాజరై మాట్లాడుతూ 1948 వ సవత్సరం ఫిబ్రవరి 21న కమ్యూనిస్టు ప్రణాళికను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భం గానే భగత్ సింగ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలన్నారు. రాబోయే రోజుల్లో నేటి యువత భగత్ సింగ్ లాంటి జీవితాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బీ.నరసింహ, నాయకులు అయ్యప్ప, నాగరాజు, వెంకటస్వామి, సిద్ధయ్యలు పాల్గొన్నారు.

## రుణాలకు సబ్సిడీ విడుదల చేయాలి



**నవతలంగాణ -ధరూర్**

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి కోరారు. మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సబ్సిడీ విడుదల చేయాలని దళితబంధు దళితులందరికీ ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018 -19 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఎస్సీకార్పొరేషన్ రుణాలకు ఎంపికైనా 73మంది దళిత నిరుద్యోగులకు ఇప్పటివరకు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేయలేదని విమర్శించారు. రుణం వస్తుందని ఆశతో కొంతమంది లబ్ధిదారులు అప్పులుచేసి యూనిట్లు పెట్టారని సబ్సిడీ రుణం విడుదల కాకపోవడంతో లబ్దిదారులు, బ్యాంకులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. 73మంది ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఒక కోటి 30వేలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. ఎస్సీకార్పొరేషన్ జిల్లాఅధికారులు తక్షణమే జిల్లా యాక్షన్ ప్లాన్ విడుదల చేసి చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో యాదగిరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటస్వామి, కర్రెప్ప, మహేష్, ఉదయ్, బదరన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గట్టన్న పాల్గొన్నారు.

## బ్రేక్ కట్టలు ఏర్పాటు చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్

**నవతెలంగాణ- కందనూలు**

నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్‌వెళ్లే ప్రధాన రహదారిలో దేశిటిక్యాల వద్ద బ్రేక్ కట్టలు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. మంగ ళవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ డిప్యూటీ డిఈకి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆఫీసుకుతాళం వేసి ఉండడంతో ఆఫీస్ తలుపులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతకొన్ని రోజులుగా వినతిపత్రం ఇవ్వడానికి ఎప్పుడు వెళ్లిన ఆఫీసు తాళంతో దర్శనమిస్తున్నదని అందుకొరకే తలుపులకు వినతిపత్రం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. కొల్లాపూర్ నుంచి నాగర్‌కర్నూల్‌కు వచ్చే ప్రధాన రహదారి దేశిటిక్యాల వద్ద పూర్తి మూలమలుపు ఉండడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, గత 20రోజుల్లోనే దాదాపు పదిఆక్సిడెంట్లు జరిగాయని పదిమంది వరకు ప్రాణాలు కోల్పోయారని, ఎటువంటి బ్రేక్ కట్టలు లేకపోవడంతో చాలా స్పీడ్‌తో వాహనాలు రావడంతో యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు ఆర్ అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి వాహనాల స్పీడ్ బ్రేక్‌కట్టలు వేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు శివకుమార్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కంటి పరీక్ష చేసుకోవాలి: బీఎస్పీ

**నవతెలంగాణ- ధన్వాడ**

నారాయణ పేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తక్షణమే కంటి వెలుగు పరీక్షలు చేసుకోవాలని అప్పుడైనా ఎక్కడ సమస్యలు ఉన్నాయో, ఎక్కడ అభివృద్ధి జరిగిందో కనిపిస్తుందని బీఎస్పీ నియో జకర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం ధన్వాడ ఖస్తుర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కనీసం మంచి నీళ్ల దొరకని పరిస్థితి రావడం అత్యంత దుర్మార్గమన్నారు. ఒక పక్క డ్రైనేజీ లీకేజి వల్ల తీవ్రమైన దుర్గంధ వాసన వెదజల్లుతున్నా అధికారులకు కనీస సోయిలేకపోవడమే ప్రశ్నించారు. హరితహారం నీటి ట్యాంకర్ తో పిల్లలు బోరు నీరు తాగిస్తున్నారని, అధికారుల పిల్లలు, అధికారులు ఇలాంటి నీళ్ళే తాగుతున్నారా అంటూ నిలదీశారు. దన్వాడ అభివృద్ధి పేరుతో మాయ మాటలతో మభ్యపెడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య,జిల్లా ఇంచార్జి వెంకటేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు రవి యాదవ్,కో ఆర్డినేటర్ గుర్రం రాజు, కోశాధికారి బాల్ రాజ్, మీడియా ఇంచార్జ్ తిరుమలేష్, భాస్కర్ పాల్గొన్నారు.

